ఇళ్ల నిర్మాణాలు మరింత వేగవంతం కావాలి

కోవూరు,అక్టోబర్ 19 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్దిదారులు వాటిని మరింత వేగవంతం చేసి నిర్మాణాలు సకాలంలో పూర్తయ్యేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తగు చొరవ తీసుకోవాలని ఎం పీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో కోవూరు మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న లబ్దిదారులకు సంబంధించిన గృహాలు డిసెంబర్ నాటికి శ్లాబ్‌లు పూర్తి చేసి మార్చి నాటికి నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాలకు సంబంధించి 90 రోజుల పని దినాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు లబ్దిదారులతో ప్రత్యేకంగా చర్చించి ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు నిధులు మాత్రమే వస్తాయని, ఈ విషయాన్ని అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్య తెలిపారు. 2025 మార్చి 31 తేది లోగా నూరుశాతం నిర్మాణాలు పూర్తిచావాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

రీ సర్వే గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన రైతులు ఇటీవల రీ సర్వేలో వచ్చిన భూమికి సంబంధించిన సమస్యలపై అన్ని గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేస్తున్నామని, వీటిని ఆయా గ్రామాలకు సంబంధించిన రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని కోవూరు తహసీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో శనివారం రీ సర్వేకు సంబంధించి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈ గ్రామ సభకు వచ్చి రీ సర్వేకు సంబంధించిన ఎటువంటి సమస్యలు ఉన్నా వాటిని అర్జీ రూపంలో అందజేస్తే వాటికి సంబంధించి నిశిత పరిశీలన చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాకేష్, సర్వేయర్ రమేష్ గౌడ్, గ్రామ రెవెన్యూ అధికారి , తదితరులు ఉన్నారు.

గ్రామ సర్పంచ్‌ను పరామర్శించిన ప్రసన్న

కోవూరు,అక్టోబర్ 19 ప్రభాతవార్త :కోవూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు ఏడెం తిరుపతిరెడ్డి ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు శనివారం కోవూరు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి గంగవరం గ్రామంలోని వారి గృహానికి వెళ్లి తిరుపతిరెడ్డి సతీమణి, గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతి తెలియ జేశారు. ఈ సమయంలోనే గుండె దిటవు చేసుకుని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. నిరంజన్‌బాబురెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, మండల వైసీపీ ప్రచార విభాగం అధ్యక్షుడు అనూప్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సుమిత్రమ్మ, ఉప సర్పంచ్ మోషా, మండల మహిళా అధ్యక్షురాలు జ్యోతి, నేతలు చెన్నారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మస్తాన్, ప్రమీలమ్మ, తదితరులు ఉన్నారు.

వరల్డ్ రికార్డులో స్థానం

సంపాదించిన 9 నెలల కవలలు

కావలి రూరల్, అక్టోబరు 19 ప్రభాతవార్త కావలి పట్టణం వెంగళరా వుగర్‌కు చెందిన సిద్దార్థ్, రూపశ్రీ దంపతుల 9 నెలల కవల పిల్లలు తోషన్, తోషినిలు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించారు. బేబీ ఒలంపిక్స్‌లో వీరు కనపర్చిన ప్రతిభకు అరుదైన రికార్డులను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా పిల్లల తల్లి రూపశ్రీ మాట్లాడుతూ తమ కవల పిల్లలు లింకా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, నోబుల్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించాలనే లక్ష్యంతో ఇప్పటి నుండే కొన్ని ప్రత్యేక క్రీడా నైపుణ్యాలతో శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. తాను 8వ నెల గర్భవతిగా వున్నప్పుడు తీసుకున్న పేరెంటింగ్ ట్రైనింగ్‌లో నేర్చుకున్న మెళకువలు పిల్లల మానసిక ఎదుగుదలతో పాటు 9 నెలల వయసులోనే వరల్డ్ రికార్డ్ సాధించడానికి ఎంతో ఉపయోగపడిందని తెలిపారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

కావలి న్యాయమూర్తి శోభ

కావలి, అక్టోబరు 19 ప్రభాతవార్త పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకుని స్వచ్ఛమైనగాలిని పీల్చుకుని ఆరోగ్యంగా జీవించాలని కావలి సీనియర్ సివిల్‌జడ్జి ,లోక్‌అదాలత్ చైర్మన్ శోభ పిలుపునిచ్చారు. శనివారం కావలి సబ్‌కోర్టు ఆవ రణ లో రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు న్యాయస్థానాల ఆవరణాన్ని శుభ్ర పరిచారు. మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. పచ్చదనం, పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుధాకర్, అడిషనల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ విక్రమ్ సింహా, స్పెషల్ న్యాయమూర్తి పరుశురామన్, లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాటా సురేంద్రరెడ్డి, న్యాయవాది ఐ.సాయిప్రసాద్, న్యాయ స్థానాల సిబ్బంది పాల్గొన్నారు. కోర్టు సిబ్బంది పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు.

విలువలు, విజ్ఞానంతో కూడిన విద్యనందించాలి

నెల్లూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త-వైద్యం విద్యార్థులకు బహుమతులు అందించిన డీఎంహెచ్ఓ, డీఈఓ సహ పాఠ్య కార్యక్రమాలైన ఆటలు, పాటలు, వ్యాసరచన, క్విజ్ లాంటి పోటీలను నిర్వహించడం ద్వారా విలువలు విజ్ఞానంతో కూడిన విద్యను విద్యార్థులకు అందించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య, జిల్లా విద్యాశాఖాధికారి రామారావు తెలిపారు. అంతర్జాయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటీవల జిల్లాలోని పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఆ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శనివారం నగరంలోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి సమగ్ర అభివృద్ధికి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులలో ఐక్యత, దేశభక్తి పెరుగుతాయన్నారు. అందువల్ల ఇలాంటి పోటీలలో విద్యార్థులు 100 శాతం భాగస్వామ్యం కావాలని సూచించారు. వ్యాసరచన పోటీల్లో మొదటి స్థానం పొందిన నెల్లూరు మూలాపేటలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన శ్రీ విద్య హన్సిక రూ.5 వేలు, ప్రశంసా పత్రం డీఎంహెచ్ఓ డాక్టర్ పెంచలయ్య, డీఈఓ రామారావు, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ ఖాదర్‌వల్లి తదితరులు చేతుల మీదుగా అందుకుంది. రెండో బహుమతిగా రూ.3వేలను దర్గామిట్టలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి షేక్ ఆఫ్రిడ్ అందుకున్నారు. మూడో బహుమతి రూ.2వేలను కొండవలూరు మండలం గంగపట్నం జడ్పీపాఠశాలకు చెందిన వి.సుచిత్ర అందుకున్నారు. వక్తృత్వ పోటీలలో మొదటి బహుమతి కింద బుచ్చిరెడ్డిపాలెం జడ్పీ పాఠశాలకు చెందిన వి.భవ్యశ్రీ రూ.500లను రెండో బహుమతి కింద చెన్నపల్లిపాసి జడ్పీ పాఠశాలకు చెందిన టి.తాటన రూ.3800లను మూడో బహుమతి కింద కొండాపురం మందలు నేకునాంపేట కిడ్పిపాఠశాల విద్యార్థినీ వర్షిణి ప్రియ రూ.2వేలను అందుకున్నారు. చిత్రలేఖణం పోటీలో మొదటి బహుమతి కింద రామచంద్రాపురం వార్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినీ ఎం.గౌతమ్‌లను రెండో బహుమతి కింద గండవరం జెడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థిని శివాని రూ.3వేలను మూడో బహుమతి కింద దివబడుగుంట జడ్పీ పాఠశాలకు చెందిన వి.సురేంద్రలు అందుకున్నారు. అడిషనల్ డీఎంహెచ్ఓఖాదర్‌వలి,డాక్టర్‌ఉమామహేశ్వరి,రమణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రీసర్వే గ్రామసభల్ని సద్వినియోగం చేసుకోవాలి : ఆర్డీవో

కావలి, అక్టోబరు 19 ప్రభాతవార్త కావలి రెవెన్యూ సబ్ డివిజన్ పరిధిలో నిర్వహిస్తున్న రీ సర్వే గ్రామసభల్ని సద్వినియోగం చేసుకోవాలని కావలి ఆర్డీవో వంశీకృష్ణ తెలిపారు. శనివారం కావలి ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ రోజు నుంచి నవంబరు 14వ తేది వరకు రీ సర్వే గ్రామసభలు జరుగుతాయన్నారు. ఈ డివిజన్ పరిధిలో 150 గ్రామాలు వున్నాయన్నారు. గతంలో 75 గ్రామాలలో రీ సర్వే జరిగింద న్నారు. మిగిలిన గ్రామాలలో ప్రస్తుతం రీసర్వే కొనసాగుతుందన్నారు. గతంలో జరిగిన రీసర్వేలో ఎటువంటి అభ్యంతరాలు, సమస్యలు వున్నా ఈ గ్రామసభల లో అర్జీలు ఇవ్వాలని ఆయన తెలిపారు. 15 రోజుల్లోగా ఈ అర్జీలకు పరిష్కారం లభిస్తుందన్నారు. రోజుకు ఒక గ్రామసభ జరుగుతుందన్నారు. గ్రామసభ వివరాలను కూడా విడుదల చేశారు. రీసర్వేలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగు తుందని ఆర్డీవో వంశీకృష్ణ తెలిపారు.

మన్నంగిదిన్నె గ్రామంలో రీ సర్వే గ్రామసభ... కావలి రూరల్ మండలంలోని మన్నంగిదిన్నె గ్రామంలో నిర్వహించిన రీ సర్వే గ్రామసభలో కావలి ఆర్డీవో వంశీకృష్ణ, తహశీల్దార్ శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓఎస్‌డిసి వేదికగా ఉత్పత్తులు నమోదు పై శిక్షణ కార్యక్రమం



నెల్లూరు అర్బన్,అక్టోబర్19,ప్రభాతవార్త డిఆర్‌డిఏ కార్యాలయంలోని శనివారం డిఆర్‌డిఏ మీటింగ్ హాల్‌లో అందరు ఏసి, ఏపిఎంలకు ఎస్‌జిహెచ్ మహిళలు స్వయంగా తయారు చేసిన ఉత్పత్తులు డైరెక్ట్ మార్కెటింగ్‌తో పాటుగా డిజిటల్ మార్కెటింగ్‌లో కూడా అమ్మకాలు జరుపుతూ వారి ఆదాయం పెంపొందిం చుకొనే విధంగా చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం సెర్ప్ కేంద్రంగా మైస్టోర్ ద్వారా ఓయాన్‌డిసి వేదికగా ఉత్పత్తులు నమోదు చేసుకొనుటకు అందరూ ఏసీ, ఏపీఎం, కొంతమంది సిసిలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణలోనే ఆహార ఉత్పత్తులు తయారు చేసే వారు ఖచ్చితంగా తీసుకోవాల్సిన ఫస్సి సర్టిఫికేట్ ఏ విధంగా తీసుకోవాలో కూడా ఆహార ఉత్పత్తుల తనిఖీల శాఖ వారి ద్వారా తెలియపరచడం జరిగింది. ఈ సమావేశంలో వి. నాగరాజు కుమారి, పిడిడిఆర్‌డిఏ మాట్లాడుతూ సర్ఫ్ నుండి ఓఎన్డిసిసికి నెల్లూరు జిల్లాకు 1200 ప్రొడక్ట్స్‌ను మైస్టోర్‌లో ఆన్‌బోర్డు చేసే విధంగా టార్గెట్ ఇచ్చారు. కాబట్టి జిల్లాలో వున్న ప్రతి వివోకు కనీసం ఒకటి చేయాలి అని దానికి అనుగుణముగా బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, ఉన్నతిల నుండి ఆర్థికంగా చేయూత కల్పిస్తూ టార్గెట్ పూర్తి చేయాలి అని తెలిపారు. అందరు ఏసిలు, ఏపిఎంలు బ్యాంకు లింకేజి, స్త్రీనిది, ఉన్నతి రునాలు రికవరీ కూడా బాగా ఉండేలా చూడాలని తెలిపారు. ఈ సమావేశానికి ఏసిలు, ఏపిఎంలు కొంత మంది సిసిలు, కార్యాలయ సిబ్బంది, ఏపిడి రాజు, వెంకటేశ్వర్లు, ఆహార ఉత్పత్తుల తనిఖీ శాఖ హెడ్ హాజరైయ్యారు.

ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన మాలేపాటి

కావలి, అక్టోబరు 19 ప్రభాతవార్త రాష్ట్ర మైన్స్,జియాలజీ అండ్ ఎక్సైజ్ శాఖా మాత్యులు కొల్లు రవీంద్రను మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో శనివారం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. కావలి నియోజకవర్గ పార్టీ స్థితిగతులపై చర్చించారు. మాలేపాటితో పాటు టిడిపి నేత కంచర్ల కృష్ణ పాల్గొన్నారు.

సబ్ ఇన్స్పెక్టర్‌కు సన్మానం

విడవలూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త విడవలూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా దండిగుంట టిడిపి నాయకులు కుడుముల మల్లికార్జున్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈదూరు శ్రీనివాసులు, కుడుముల వెంకటస్వామి, పెదకాల ఏసోబు, పిడుగు నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

కుర్రపల్లి ప్రాథమిక పాఠశాల బీసీ కాలనీ నందే కొనసాగించండి ఎమ్మెల్యే

ఉదయగిరి,అక్టోబర్ 19,ప్రభాతవార్త: ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గ్రామపంచాయతీ వారోత్సవాల్లో భాగంగా కుర్రపల్లి గ్రామంలో పర్యటిస్తూ వారోత్సవాల్లో పాల్గొన్న సందర్భం ముగా సంబంధిత కుర్రపల్లి బీసీ కాలనీ వాసులు అభ్యర్థన మేరకు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కుర్రపల్లి పాఠశాలను ఒకటి నుండి ఐదు తరగతుల వరకు బీసీ కాలనీ నందేకొనసాగించమని ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 2 శ్రీ తోట శ్రీనివాసులుకి తెలియజేశారు.ఇందుకు సంబంధించి నసమాచారము ను ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారులద్వారా జిల్లా విద్యాశాఖ అధికారి కి తెలియజేయవలసిందిగా ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలియజేస్తూ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులందరికీ ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్వయంగా తన చేతుల మీదుగా స్వీట్స్ మరియు డ్రై ఫ్రూట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కుర్రపల్లి పాఠశాల ఉపాధ్యాయురాలు శైనభాను గారు,సి ఆర్ ఎం టి హాజీర గారు పాల్గొన్నారు.

అభివృద్ధి పట్ల రాజీపడే ప్రసక్తే లేదు : ఎమ్మెల్యే

విడవలూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి పథకాల ద్వారా గ్రామాలకు పల్లె పండుగ వచ్చిందని కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. విడవలూరు, వావిళ్ళ నాయకులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పల్లె పండుగ పంచాయితీ ఉత్సవాలలో భాగంగా గ్రామాలకు అభివృద్ధి పలాలు అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా గ్రామాలలో రోడ్లు, సైడ్ కాలువలు, మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వం ముందు అందులో ఉందన్నారు. మండలంలో 82 లక్షల వ్యయంతో తలపెట్టిన వివిధ అభివృద్ధి పథకాల సంబంధించి విడవలూరు, వావిళ్ళ గ్రామాలకు 20 లక్షలతో సిసి రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఐదు ఏళ్ల పాటు కనీస వసతులను నోచుకోని పల్లెలకు మాహర్ధశ కలిగిందని సదుపాయాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. అంతకుముందు మండల నాయకులు మంగళవాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఓ నగేష్ కుమారి, టిడిపి మండల అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు, కృష్ణ చైతన్య వంశీకృష్ణారెడ్డి ఆవుల వాసు, అడపాల శ్రీధర్ రెడ్డి, శ్రీహరి రెడ్డి, సత్యవోలు సత్యంరెడ్డి, జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి, శ్రీనాథ్ యాదవ్, చప్పిడి శ్రీనివాసులు రెడ్డి, బిజేపి నాయకులు కనుపర్తి నాగేంద్ర, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, ఏటూరు హరిరెడ్డి, మోర్ల శివకుమార్ గౌడ్, దిలీప్ కుమార్, కామేశ్వరమ్మ, పలు శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకై ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలి

నెల్లూరు,అక్టోబరు19 ప్రభాతవార్త-విద్య పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని సినీదర్శకులు డాక్టర్ ఎన్.గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ నివారణ,పర్యావరణ పరిరక్షణ అంశంపై శనివారం నగరంలోని స్థానిక జాకీర్‌హుస్సేన్ నగర్‌లోని ఎస్‌విఆర్ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచణ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాల మనుగడ కోసం ప్లాస్టిక్ నివారణ అనివార్యమన్నారు. ఎస్‌విఆర్ పాఠశాల కరస్పాండెంట్ అందే శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండే ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించాలన్నారు. ఏదైనా వస్తువులు కొనేందుకు వెళ్లే సమయంలో ఇంటినుండి గుడ్డ సంచులు తీసుకువెళ్లడం చిన్నారులకు నేర్పించాలని సూచించారు. అనంతరం పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పినాకిని యూత్ వెల్ఫేర్ నిర్వాహకులు మురళీ, ప్రిన్సిపాల్ బి.రమేష్‌బాబు, ఆయుర్వేద వైద్యులు కూరపాటి శ్యాందన్, అంకబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ లక్కీడిప్ విజేతలకు బహుమతులప్రదానం

నెల్లూరు,అక్టోబరు19 ప్రభాతవార్త-విద్య నెల్లూరు-బుచ్చి రూట్స్‌లో నిర్వహిస్తున్న లక్కీడిప్ స్కీమ్‌లో భాగంగా శనివారం నగరంలోని స్థానిక ఆర్టీసీ ప్రదాన బస్టాండులో నెల్లూరు 1డిపో డిఎం మురళీకృష్ణ ఆధ్వర్యంలో లక్కీడిప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ లక్కీడిప్‌లో బుచ్చికి చెందిన జి.ప్రహర్షిణి, వెంకటేశ్వర్లు, చెన్నైకి చెందిన సచిన్‌ద్రారెడ్డిలు విజేతలుగా ఎంపిక కాగా వారికి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతు ఆర్టీసీని ప్రయాణీకులు, ప్రజలు ఆదరించాలన్నారు. ప్రయాణీకులుకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు కృషిచేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల నేతలతో మంత్రి ఆనం సమావేశం

చేజర్ల అక్టోబర్ 19 ప్రభాతవార్త చేజర్ల మండలం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో ఆదివారం ఉదయం 10 గంటలకు నెల్లూరులోని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నివాసంలో సమావేశం నిర్వహించనున్నట్లు మండల టిడిపి నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా మండల నాయకులతో మండలాభివృద్ధి పార్టీ బలోపేతంపై చర్చించనున్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించనున్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులందరు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

35 సంవత్సరాల పై బడ్డ మహిళలందరు

క్యాన్సర్ పరీక్షలు చేయించుకోండి : ఎమ్మెల్యే

బుచ్చి అక్టోబర్ 19 ప్రభాతవార్త మండలంలో 35 సంవత్సరాలు పైబడ్డ మహిళలందరు క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచించారు.బుచ్చిరెడ్డిపాళెం ప్రభుత్వ వైద్యశాలలో సోమవారం నుండి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేసే వాహనం వస్తుందని ఆమె తెలిపారు .ఎవ్వరు బయపడవద్దని ఆమె ధైర్యం చెప్పారు. అందరు ఆరోగ్యంగా ఉండాలనే ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.కోవూరు నియోజకవర్గంలో కొన్ని మండలాలలు అయి పోయాయని సోమవారం నుండి బుచ్చిరెడ్డిపాళెం మండలంలో ప్రారంభం అవుతుందని ఆమె తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ శ్రీహరి, టిడిపి నాయకులు బత్తల హరికృష్ణా, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థాం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు, ఏటూరు శివరామకృష్ణారెడ్డి, పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య, ఎంపిటిసి సభ్యులు చేవూరు వినయ్‌నారాయణ, దొడ్లకోదండరామిరెడ్డి, బండ్లకొండయ్య,దుగ్గిశెట్టిహరినాద్, నెల్లూరు దయాకర్‌రెడ్డి,జొన్నవాడ సర్పంచ్ పెంచలయ్య, బొర్రురాము ,బిజెపినాయకులు గండి రఘురామయ్య గంజం పెంచలప్రసాద్, వల్లూరు శ్రీనివాసులు,తమ్మిరెడ్డి మల్లికార్జున, పెనుబల్లినాయకులు ఉప్పల మహేంద్ర, తాతా సురేంద్ర, కీలకుప్ప నరేష్, గుమ్మమధు, గుమ్మ సుధాకర న్న,గోపి, కీలుకుప్ప సుబ్బయ్య, షేక్ అల్లాబక్షు, షేక్ .సలీం, హరికృష్ణా ,టిడిపినాయకులు.అధికారులు పాల్గొన్నారు.

రెవెన్యూ గ్రామ సభకు ఏడు అర్జీలు: తహశీల్దార్

విడవలూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త మండలం దండిగుంట గ్రామంలో రీ సర్వే కార్యక్రమం తహశీల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీసర్వే సంబంధించి పొలాల రైతులు అభ్యం తరాలు ఉంటే తెలియపరచాలన్నారు. వరణి రెవెన్యూ పరిధిలో సంబంధించి 7 అర్జీలు వచ్చినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సాయి చందు, గ్రామ సర్పంచ్ తుమ్మల వెంకటేశ్వర్లు, రీసర్వే డిటి, ఆర్ఐ సలీం, విఆర్ఓ సుబ్బయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నిర్విరామంగా జనసేన జనవాణి కార్యక్రమం

నెల్లూరు,అక్టోబరు19 ప్రభాతవార్త-విద్య ప్రజాసమస్యల పరిష్కారే ధ్యేయంగా తమ పార్టీ అధినేత,డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ ప్రారంబించిన జనసేన జనవాణి కార్యక్రమం నిర్విరామంగా కొనసాగతుండటం మిక్కిలి సంతోషంగా ఉందని జనసేన పార్టీ జిల్లా ప్రదాన కార్యదరి ్ గునుకుల కిషోర్ పేర్కొన్నారు. నగరంలోని స్థానిక మాగుంట లేఅవుట్‌లోని ఆ పార్టీ జిల్లా ప్రదాన కార్యాలయంలో జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పలువురు పుర వాసుల నుండి సమస్యల అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా గునుకల మాట్లాడుతు తమను ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. తమ కార్యాలయానికి వచ్చిన ఫిర్యా ధులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే పరిష్కరించేందుకు కృషిచేస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

షేక్ కాలేభి జ్ఞాపకార్ధం యాచకులకు చికెన్ బిర్యానీ పంపిణీ

కావలి రూరల్, అక్టోబరు 19 ప్రభాతవార్త పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్ ప్రముఖ వైద్య నిపుణులు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభా కర్ నాయుడు వద్ద ఆయాగా వుంటూ వారి కుమారుడు ఎన్.సాయివర్షన్‌కు చిన్నతనంలో విశేష సేవలందించిన స్వర్గీయ షేక్ కాలేభి జ్ఞాపకార్ధం డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు సహకారంతో వారి కుమారుడు ఎన్.సాయివర్షన్ కావలి పట్టణంలోని ఆక్సా మసీదు, జామియా మసీదు, మదీనా మసీదుల వద్ద యాచకులకు, ట్రంకురోడ్డులోని నక్కలోళ్ళకు 120 మందికి చికెన్ బిర్యానీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షుడు ఎస్.కె.ఖాదర్‌బాషా, మాజీ కౌన్సిలర్ షేక్ మస్తాన్‌లు మాట్లాడుతూ షేక్ కాలేభి జ్ఞాపకార్ధం పేదలకు బిర్యాన

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

ఇసుక ఉచితం ఉత్తుత్తిదే : మాజీ మంత్రి కాకాని

మందు బాబులను మోసం చేసిన బాబు

నెల్లూరు రూరల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త ఎన్నికల ముందు ఇసుక ఉచితం అంటూ ఊదరగొట్టిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మాట మార్చి ఇసుక ఉచితం అని ఉత్తుత్తి మాటలు చెబుతుందని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఎద్దేవా చేశారు. నెల్లూరు మాగుంట లేఔట్‌లోని వైఎస్ఆర్‌సిపి జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పేరుతో చంద్రబాబు ప్రభుత్వం చెప్పిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేని పరిస్థితిలో ఉందన్నారు. నిన్న చంద్రబాబు మాట్లాడుతూ ట్రాక్టర్‌తో ఇసుక ఉచితమని ఉపన్యాసంలో చెప్పిన అది నామమాత్రమేనని చెప్తున్నారని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు కొన్ని కనుసన్నల్లో ఇసుక మాఫియా చలరేగిపోతుందని దీనివల్ల భవన నిర్మాణ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. అదే విధంగా మందు బాబులను ప్రభుత్వం మోసం చేసిందని ఆయన అన్నారు. 99 రూపాయిలు మద్యం షాపులోనూ లేదని అధికారంలోని వచ్చేందుకు మందుబాబులు కూడా చంద్రబాబు మోసం చేశారని తెలిపారు. చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ అబద్ధాలేనని అన్నారు. ఒకవైపు ఏ నాయకుడు ఇసుక జోలికి మద్యం జోలికి వెళ్ళొద్దని చెప్తూనే వాళ్ళని ప్రోత్సహిస్తున్నారని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ ఖజానాకి గండి కొట్టి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల జేబులు నింపుతున్నారని చెప్పారు. లాటరీ సిస్టంలో ఇసుక రీచ్‌లు పాడుకున్న వారిపై తెలుగుదేశం పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు. వీటన్నిటిపై 25వ తేదీ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసనకు పిలుపునిచ్చారని ఆయన అన్నారు.

సోమశిల జలాశయానికి కొనసాగుతున్న వరదప్రవాహం

అనంతసాగరం,అక్టోబర్19ప్రభాతవార్త : కురుస్తున్న వర్షాలకు మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాలనుండి శనివారం 31039 క్యూసెక్కుల వంతున వరదప్రవాహం క్రమేపి పెరుగుతూ ఉంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78టిఎంసిలు కాగా ప్రస్తుతం 58.735 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 5, ఎన్ఎఫ్‌సికి 40, పెన్నాడెల్టాకు 50, కండలేరు వరదకాలు వకు 1000క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నామని జలాశయ అధికారులు పేర్కొన్నారు.

ఆత్మకూరులో టీడీపీ భవనం ఏర్పాటుకు కృషి

- యువత రాజకీయాల్లోకి రావాలి
- సభ్యత్వ రుసుము ఆన్‌లైన్‌లో చెల్లించాలి
- ఇండస్ట్రీయల్ పాలసీ ఏర్పాటు
- యువతకు రూ.20లక్షల ఉద్యోగాలు

నెల్లూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త-వైద్యం తెలుగుదేశం పార్టీ 27వ ఆవిర్భావ దినోత్సవం లో పు తెలుగుదేశం పార్టీ భవనాన్ని ఏర్పాటు చేస్తానని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శనివారం నెల్లూరు నగరంలోని సంతపేటలో ఉన్న క్యాంపు కార్యాలయంలో అనంతసాగరం మండల పార్టీ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అనంతసాగరం మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ సభ్యత్వ నమోదుపై నాయకులు, కార్యకర్తలకు రామ నారాయణరెడ్డి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తల సూచనలు సలహాలు మేరకు అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తానని వెల్లడించారు. కంప్యూటర్లు, అర్జీలు నమోదు, డేట్రా ఎంట్రీ, అర్జీల స్టేటస్.. పూర్తి స్తాయిలో జవాబుదారీతనం ఉండేలా కార్పొరేట్ స్థాయిలో మౌలిక వస్తువులు ఏర్పాటు చేస్తానన్నారు. మౌలిక వస్తువులు ఏర్పాటు చేస్తాననన్నారు. ప్రతి సోమవారం నియోజకవర్గ పరిధిలోని ఏదైనా ఒక మండల కేంద్రంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నేను కూడా పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సత్వరమే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చాడు. ఏ నియోజకవర్గంలో లేని విధంగా సోమశిల జలాశయం, హైలెవల్ కెనాల్, ఉత్తర కాలువ, సంగం బ్యారేజీ వంటి సాగునీటి ప్రాజెక్టులు, మూడు జాతీయ రహదారులు, నడికుడి- శ్రీకాళహస్తి రైల్వే లైన్ వంటి మౌలిక వనరులు మెండుగా ఆత్మకూరుకు ఉన్నాయి. వీటిని సద్వినియోగం చేసుకుని ఆత్మకూరు అభివృద్ధికి కృషి చేస్తానన్నాడు. మంత్రి ఆనం ఆత్మకూరు నియోజకవర్గంలో రాబోయే ఐదేళ్లలో పరిశ్రమలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల ఏర్పాటు, వివిధ రెసిడెన్షియల్ కళాశాలల ఏర్పాటు, స్కిల్ కళాశాల ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామని ఆనం వివరించారు. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా సరికొత్త మద్యం పాలసీని తీసుకొచ్చి.. పేదవాడి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన అన్ని బ్రాండ్ల మద్యాన్ని క్వార్టర్ బాటిల్ రూ.99లకే అందుబాటులో ఉంచుతున్నామని తెలియజేశారు. రాష్ట్రంలోని యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి ఇండస్ట్రీయల్ పాలసీని ప్రవేశపెట్టారని అన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నాం. ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు ఉన్న వారు వ్యక్తిగత అవసరాలకు **ఉచితంగా ఇసుకను తీసుకెళ్లవచ్చు..** ఏ అధికారి అడ్డుకోరు.. ఎవరైనా అడ్డుకుంటే వారిని సస్పెండ్ చేస్తామని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.ఆత్మకూరు అభివృద్ధితో పాటు జిల్లా సమగ్ర అభివృద్ధికి నిరంతర కృషి చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోపార్టీ బలోపేతం,సభ్యత్వనమోదు కార్యక్రమాల్లో కూడా కార్యకర్తలు అందరూ భాగస్వామ్యం కావాలన్నారు.

టైలర్ల సమస్యలు పరిష్కరించాలంటూ సీఎంకు వినతి

కందుకూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్త టైలర్ల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. త్వరలోనే కొత్త పెన్షన్ల కార్యక్రమం మొదలవుతున్న సందర్భంగా ప్రత్యేకించి టైలర్లకి 50సంవత్సరాలకే పెన్షన్ మంజూరు చేయాలని, టైలరింగ్ షాపులకు రాయితీ మీద విద్యుత్ సరఫరా చేయాలని, ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు ఇవ్వబడుతున్న యూనిఫారం దుస్తులు కుట్టడానికి టైలర్ సంఘాలకి ఇవ్వాలని, టైలర్లకు కంటి చూపు పరీక్షలు చేపించి ఉచితంగా కళ్లద్దాలు సరఫరా చేయాలని, తదితర సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

రాళ్లపాడు ప్రాజెక్టును పరిశీలించిన ఎమ్మెల్యే

లింగసముద్రం, అక్టోబర్ 19, ప్రభాతవార్త మండలంలోని రాళ్లపాడు ప్రాజెక్టును శనివారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పూర్త సామర్థ్యం అడుగులు కాగా ప్రస్తుతం ప్రాజెక్టు నీటి మట్టం సుమారు 15 అడుగుల నీరు చేరిందని అధికారులు ఎమ్మెల్యేకి తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ సోమశిల ప్రాజెక్టు ఉత్తర కాలువ ద్వారా ఎంత మేర నీరు ప్రాజెక్టులోనికి చేరుతుందని అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల నేపధ్యంలో రాళ్లపాడుప్రాజెక్టు పూర్తి సామర్థ్యం మేరకు నీరు చేరిన తర్వాత గేట్లు తెరిచి నీటిని వన్నేరుకు విడుదల చేయాలన్నారు. ఇదే సందర్భంలో మన్నేరు పరివాహక ప్రాంత గ్రామ ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాళ్లపాడు ప్రాజెక్టు అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి: ఎమ్మెల్యే

లింగసముద్రం, అక్టోబర్ 19, ప్రభాతవార్త కూటమి ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో నూతన రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని శనివారం శంకుస్థాపనచేశారు. లింగసముద్రం మండలంలోని ముత్యాల పాడు పంచాయ తీలో రూ.21.33 లక్షలు, పెదపవని పంచాయతీల్లో రూ.12.67లక్షలు, చినపవని పంచాయతీల్లో రూ.26.77లక్షలలతో నిర్మించనున్న నూతన రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని, నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా గ్రామ స్థాయిలో తీసుకున్న తీర్మాణాలతో మన నియోజకవర్గంలో రూ.15కోట్ల రూపాయలతో నూతన సీసీ రోడ్లు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో అన్ని పంచాయతీల్లో సీసీ రోడ్లను వేసి ప్రజల సౌకర్యార్థం రోడ్ల సమస్య లేకుండా చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. పంచాయతీ రాజ్ డీఈ వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, ఎంపీడీఓ తూమాటి గిరిజమ్మ, నాయకులు యల్లా వుల మాధవ, గొరెపాటి సాంబయ్య, మోతుకూరి పర్వతాలు, కంకణాల సుబ్బులునాయుడు, బత్తుల శ్రీని వాసులు, ఏవూరి పద్మారావు, షేక్ నాయబ్ రసూల్, ఎస్‌కే రఫీ, కరిముల్లా, సిద్ధయ్య, సోంపల్లి మనో హర్, కేశినేని నాగేశ్వరరావు, ఉమ్మనేని నరసింహారావు, ముల్లపాటి చౌదరి,బోయపాటి వెంకటేశ్వర్లు, గొరె పాటి శ్రీను, అన్ని గ్రామ పార్టీల అధ్యక్షులు అనుబంధ సంఘాల సభ్యులు, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కార్మిక శాఖా మాత్యులు వాసంశెట్టి సుభాష్‌ను కలిసిన మాలేపాటి

కావలి, అక్టోబరు 19 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖా మాత్యులు వాసంశెట్టి సుభాష్‌ను శనివారం మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. మాలేపాటితో పాటు టిడిపి నేత కంచర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అధికార ప్రతినిధికి అభినందనలు

బుచ్చి అక్టోబర్ 19 ప్రభాతవార్త కోవూరు నియోజకర్గం మాజీ శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కు మార్‌రెడ్డి రాష్ట్ర అధికారప్రతినిధిగా నియమి తులైయ్యారు.ఈ సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ కౌన్సిలర్ కంఠా అనంత మ్మ,కంటారాయుడు, టౌన్ అధ్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ .అల్లాబక్ష, పిడుగు మధు డాక్టర్ అల్లాబక్ష ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని కలిసిన ఎంపిడిఓ

విడవలూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పలు అభివృద్ధి సంక్షేమ శంకుస్థాపన కార్యక్రమాలకు విడవలూరుకు రావడంతో ఆమెను స్థానిక ఎంపిడివో నగేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

చైర్ పర్సన్ ఆనం అరుణమ్మని కలిసిన డిఆర్డిఏ పిడి

నెల్లూరు అర్బన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నూతనంగా పిడి, డిఆర్‌డిఏగా బాధ్యతలు స్వీకరించిన వి. నాగరాజ కుమారి మర్యాదపూర్వకంగా, చైర్ పర్సన్ క్యాబిన్లో కలిశారు. అనంతరం పలు అంశాలపైన చర్చించారు.

కేసుల దర్యాప్తులో వేగం పెంచాలి : జిల్లా ఎస్పి

నెల్లూరు క్రైం, అక్టోబర్ 19, ప్రభాతవార్త : పెండింగ్ కేసులపై దృష్టి పెట్టడంతో పాటు దర్యాప్తులో వేగం పెంచాలని జిల్లా ఎస్పి కృష్ణకాంత్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం ఇందుకూరుపేట, టీపీ గూడూరు పోలీస్ స్టేషన్‌లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్స్ మ్యాప్స్, చార్ట్‌లను, రిసెప్షన్ గదిని పరిశీలించి, పచ్చదనం పెంచాలని సూచించి, స్టేషన్స్ పరిధిలో ఉన్న నేర, శాంతి భద్రతల పరిస్థితులను పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రాపర్టీ నేరాల నియంత్రణకు కృషి చేయాలి. దొంగతనం కేసులలో కోల్పోయిన ప్రాపర్టీ రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, సస్పెక్ట్‌లు, పాత నేరస్తులపై నిఘా పెంచాలని, ద్విచక్ర వాహనాలను నడిపే పోలీస్ సిబ్బంది, అధికారులు తప్పక హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ కలిగి ఉండాలని, బైకును, కండిషన్‌లో ఉంచుకోవాలని సూచించారు. మండల పరిధిలోని గ్రామాలను సందర్శించి, ప్రజలతో మమేకమై గ్రామంలోని సమస్యలు, ఆస్తి నేరాలు, నివారణ చర్యలు, సైబర్ మోసాల గురించి, ఇసుక అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాల గురించి, మహిళలు, బాలబాలికలపై జరిగే నేరాలు, ఇతర చట్టాలు, శిక్షలు గురించి అవగాహన కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది యోగక్షేమాలు అడిగి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని వారి యొక్కగ్రీవెన్స్‌ను అడిగి, అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎస్పీ వెంట ఎస్పి డిఎస్పి శ్రీనివాసరావు, సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అధైర్యపడకండి అండగా ఉంటా : ఎమ్మెల్యే

విజమూరు, అక్టోబర్19ప్రభాతవార్త: బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ ప్రభావంతో శుక్ర, శనివారాల్లో కురి సిన వర్షానికి విజమూరులోని పలు లోతట్టు ప్రాంతాలు నీటి ముని గాయి. దాంతో స్పందించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆయా ప్రాంతాల్లో పర్యటించి బాధితులను పరామర్శిస్తూ అధైర్యపడకండి అండగా ఉంటా నం టూ భరోసా కల్పించారు. శనివారం విజమూరు పంచాయతీ పరిధిలోని జిబికెఆర్ ఎస్టీకానీలో, బిసికాలనీ, ఇతర లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ఉదయాన్నే వర్షపునీరు నివాసాల్లోకి రావడంతో ఆప్రాంతవాసులు భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న సొసైటీ మాజీ చైర్మెన్ జూపల్లి రాజారావ్ ఆయా ప్రాంతాలకు వెళ్ళి పరిస్థితిని పరిశీలించి సమాచారాన్ని ఎమ్మెల్యేకు తెలియజేశారు. స్థానిక పంచాయతీ సర్పంచ్‌కు , అధికారులకు సమాచారం అందజేశారు. దాంతో వారు స్పందించి జెసిబిలతో నీటిని తీయించారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ బిసికాలనీలో పలు నివాసాలకు వెళ్ళారు. అక్కడ మగ్గం గుంటలో నీరు చేరి ఉండడాన్ని గమనించారు. తాను అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఆయన జిల్లా అధికారులతో చేనేతల ఇబ్బందులను తెలిపారు. అక్కడి నుండి జిబికెఆర్ ఎస్టీకాలనీకి వెళ్ళి అక్కడ ప్రజల పరిస్థితిని తెలుసుకునేందుకు మోకాటి నీటి లోతు నీళ్ళలో ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్ళి వారి దుస్తితిని పరిశీలించి వారిని అన్ని విధాల ఆదుకుంటానని , అధికారులు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తారని వారికి భరోసా కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద యగిరి నియోజకవర్గంలో తుఫాన్ ప్రభావంతో సీతారామపురంలో కోతకు వచ్చిన వరిపంట నేల మట్టమైందని, అన్ని చోట్ల ఒక మోస్తరు వర్షం కురిసిందని దాంతో అన్ని చెరువుల్లోకి నీరు వచ్చాయని , లోతట్టు ప్రాంతాల నివాసాలకు మాత్రం నీరు చేరాయని వాటిని బయటకు పంపేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామన్నారు. వర్షం వలన ఇబ్బందులు పడుతున్న వారికి భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, సర్పంచ్ స్ వృజన, ఎంపిటిసి సభ్యురాలు యాకశిరి భవాని, టిడిపి నాయకులు నీలం పెరుమాళ్ళు, తహసిల్దార్ ఎస్ఎం.హమీద్, ఎంపిడిఒ శ్రీనివాసులురెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్, ఇరిగేషన్ డిఇ రమణారావ్, ఎఇలుమహేంద్ర,శ్రీనివాసులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

ఉదయగిరి,అక్టోబర్ 19,ప్రభాతవార్త: ఉదయగిరి మండలం లోని నేలటూరు పంచాయతీలో అంతర్గత సిమెంట్ రోడ్డులను నిర్మించడానికి ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ సభ్యులు కాకర్ల సురేష్ శంకుస్థాపన నిర్వహించారు.ఉదయం నుండి కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్క చేయకుండా జెడి వానలో అభివృద్ధి ఉదయగిరి మొదటి ప్రాధాన్యతగా కార్యక్రమాలను నిర్వహిస్తూ నియోజకవర్గ అంతట సుడిగాలి పర్యటన నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నియోజకవర్గ అంతట సుడిగాలి పర్యటన నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ను ప్రజలు బ్రహ్మరథం పట్టి స్వాగతం పలికారు.అనంతరం అక్కడ గత వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి గ్రామాలలో ఉన్న పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమిస్తున్నారని అభివృద్ధి ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ ముందుకు వెళ్తుందని అన్నారు.అవినీతికి ఎక్కడ ఆస్కారం లేకుండా అభివృద్ధి పదంలో ఉదయగిరి నియోజకవర్గాన్ని నిలుపటకు శాయ శక్తుల కృషి చేస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ను ప్రజలు నాయకులు పార్టీ కార్యకర్తలు తెలగదేశం పార్టీ అభిమానులు ఆయనను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న యాదవ్ చంచల బాబు యాదవ్ మన్నేటి వెంకటరెడ్డి తుమ్మల కిరణ్ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో రాష్ట్రంలో నూతన క్రీడా పాలసీ ప్రకటన

-క్రీడారంగ అబివృద్ధికై ప్రత్యేక ప్రతిపాధనలు
-15రోజుల్లో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం ప్రారంభం
-వైకాపా పాలనలో నిర్వీర్యమైన క్రీడా రంగం
-శాప్‌చైర్మన్ అనిమిని రవినాయుడు వెల్లడి

నెల్లూరు,అక్టోబరు19 ప్రభాతవార్త-విద్య రాష్ట్రంలో క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తమ ఎన్‌డిఏ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని,ఇందులోభాగంగా నూతన క్రీడా పాలసీలను త్వరలో ప్రవేశపెట్టనున్నామని శాప్‌చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. శనివారం నెల్లూరు నగరానికి విచ్చేసిన ఆయన రూరల్ పరిధిలోని మెగళ్లపాలెం స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఇండోర్ స్టేడియం, అలాగే నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డిక్రీడాప్రాంగణం , మల్లిపర్వస్ ఇండోర్ స్టేడియం తదితర వాటిని అధికారులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతు గత వైకాపా ఐదేళ్ల పాలలతో క్రీడా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. కేవలం డుబ్బులు దండుకునేందుకు ఆడుదాం ఆంధ్రా వంటి టోర్నమెంట్‌లను నిర్వహించి అవినీతికి పాల్పడారని ఆరోపించారు. స్టేడియంల నిర్వహణ గాలికి వదిలేశారని, క్రీడాకారుల బృతి, టోర్నమెంట్‌ల నిర్వహణ గగనంగా మారిందన్నారు. తమ ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోనిర వచ్చిన వెంటనే క్రీడా రంగాన్ని పూర్తిగా ప్రక్షాళన గావించామన్నారు. ముఖ్యమంత్రి తనను శాప్‌చైర్మన్‌గా ఎంపిక చేయటం సంతోషంగా ఉందని, ఆయన నమ్మకాని ఒమ్ము కానివ్వనన్నారు. నగరంలోని స్టేడియంలో పునఃనిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, మరో 15 రోజుల్లో ల్లీపర్వస్ ఇండోర్ స్టేడిఎంను అందుబాటులోని తీసుకురా నున్నమని స్పష్టంచేశారు.అలాగే కేవీకేలు, ఇండోర్‌సేడియాలు, డిఎస్ఏల పరినీతు, సమస్యల పరిష్కా రానికి కృషిచేస్తామన్నారు. 2017లో అప్పటి కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడు చొరవతో 150 ఎకరాల భూమిని మల్లీపర్వస్ క్రీడా వికాసం కోసం అందించిందన్నారు. ఆతర్వాత అధికారంలోని వచ్చిన వైకాపాలో ఎక్కడవేసిన గోంగలి అక్కడ ఉన్న చందంగా క్రీడాశాఖతీరు తయారైందన్నారు. పాఠశాల స్థాయనుండే క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మంత్రి నారాలోకేష్ రాష్ట్రంలోని పాఠశాలల్లో క్రీడా వసతుల కల్పనకు ప్రతిపాధనలురూపొందించారన్నారు. 2027లో నేషనల్ గేమ్స్‌ను ఆంధ్రాలో నిర్వహించటమే లక్ష్యంగా క్రీడల అభివృద్ధి చేపట్టనున్నామన్నారు. ఇందులో భాగంగా 53 క్రీడా అసోసియేషన్లతో చర్చలు జరిపి వారినుండి వినతులు స్వీకరించటం జరిగిందన్నారు. అలాగే జిల్లాతోపాటూ రాష్ట్రంలో స్టేడియంల పునఃనిర్మాణానికి దాతలు, పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం క్రీడాప్రాధికార సంస్థ అధికారులు, కోచ్‌లతో సమీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బీదా రవిచంద్ర, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, జిల్లా క్రీడాధికారి ఆర్‌కే.యతిరాజ్, సీనియర్ అధికారి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

పల్లెపండుగ ఎంతో అద్భుతమైనది : ఎమ్మెల్యే

బుచ్చి అక్టోబర్ 20 ప్రభాతవార్త తెలుగుదేశం ప్రభుత్వం లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌సంక్షేమం,అభివృద్ధి సమానంగా చేస్తు ముందుకు వెళుతున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రశంసించారు .బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పెనుబల్లి గ్రామంలో పల్లెపండుగ కార్యక్రమంలో 3లక్షల 50 వేల రూపాయాలతో మంజూరు చేసిన సిమెంట్‌రోడ్డు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతు ఇది ప్రజల ప్రభుత్వం అని ప్రశంసించారు. గత ప్రభుత్వం హయాంలో గ్రామాలలో ఎక్కడ అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గందరగోళం చేసిందని ఆమె విమర్శించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా ఒక్కొక్క కార్యక్రమాన్ని అమలు చేస్తు ముందుకు వెళుతుందని అన్నారు.బుచ్చిరెడ్డిపాళెం మండలానికి పల్లె పండుగా కార్యక్రమంలో భాగంగా 82 లక్షలు రావడం జరిగింది.రోడ్లు,డ్రైన్లు నిర్మాణం చేసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. త్వరలో రానున్న దీపావళికి ప్రభుత్వం గ్యాస్ సిలిండర్లు పంపిణి చేయనుందని ఆమె తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ఆమె కితాబుఇచ్చారు. ఈకార్యక్రమంలో తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ శ్రీహరి, టిడిపి నాయకులు బత్తల హరికృష్ణా, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థాం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఏటూరు శివరామకృష్ణారెడ్డి, పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య,ఎంపిటిసి సభ్యులు చేవూరు వినయ్‌నారాయణ, దొడ్ల కోదండరామిరెడ్డి, బండ్లకొండయ్య,దుగ్గిశెట్టి హరినాద్, నెల్లూరు దయాకర్‌రెడ్డి,జొన్నవాడ సర్పంచ్ పెంచలయ్య, బొర్రురాము ,బిజెపినాయకులు గండి రఘురామయ్య, గంజం పెంచలప్రసాద్, వల్లూరు శ్రీనివాసులు,తమ్మిరెడ్డి మల్లికార్జున, పెనుబల్లినాయకులు ఉప్పల మహేంద్ర, తాతా సురేం

బచ్చాభాయి కుటుంబసభ్యులను పరామర్శించిన యర్రంరెడ్డి

బుచ్చి అక్టోబర్ 19 ప్రభాతవార్త : మైనార్టీ నాయకులు బచ్చాభాయి మృతి చెందిన విషయం తెలుసుకొని పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి బుచ్చిలోని ఖాజానగర్‌లోని బచ్చాభాయి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగఢా సానుభూతిని తెలిపారు.బచ్చాభాయి లాంటి మంచి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. వ్యక్తిగతంగా బచ్చాభాయి నాకు ఎంతో మంచి స్నేహితుడని యర్రంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బచ్చాభాయి చిత్రపటానికి పూలు వేసి నివాళుల ర్పించారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నాయకులు చెంబేటి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

21న మండల పరిషత్ ప్రత్యేక సమావేశం

బిట్రగుంట, అక్టోబరు 19 ప్రభాతవార్త : బోగోలు మండల పరిషత్ సర్వసభ్య ప్రత్యేక సమావేశం ఈ నెల 21వ తేదిన మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో పి.సుబ్రమణ్యం తెలిపారు. ఇందులో ప్రధానంగా 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టే పనులతో పాటు వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష కూడా నిర్వహిస్తారని తెలిపారు. ఎంపిపి మేకల సుజాత అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆయన ఆదేశించారు.

ఆత్మకూరులో మహిళా అక్రమరవాణా నిరోధక దినోత్సవం

ఆత్మకూరు, అక్టోబర్19ప్రభాతవార్త: మహిళా అక్రమరవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా శనివారం ఆత్మకూరులో స్రైడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వాగాల శ్రీహరి ఆధ్వర్యంలో అవగాహనా సదస్సును నిర్వహించారు. స్థానిక జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల వద్ద ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. వాక్ ఫర్ ఫ్రీడమ్ నిశ్శబ్ద నడక అనే నినాదంతో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆత్మకూరు సిఐ గంగాధర్, మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్‌లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మహిళా అక్రమరవాణా గురించి అవగాహన కలిగిఉండాలన్నారు. ఈసందర్భంగా పలువురికి స్రైడ్ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన సర్టిఫికేట్లను అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రత్నమ్మ , అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

హౌసింగ్ ఏఈ పర్సు చోరీ

మనుబోలు, అక్టోబర్ 19, ప్రభాతవార్త : బస్సు ఎక్కుతున్న హౌసింగ్ ఏఈ జేబులో ఉన్న పర్సు కొట్టేశారు. బస్సు ఎక్కిన తర్వాత ప్యాంటు జోబి తవుడుకోగా జేబులో పర్సు మాయమైంది. పర్సులో రూ.500లు నగదు. క్రెడిట్ కార్డు ఏటీఎం కార్డులు పోయాయని ఏఈ తెలిపారు. బస్సు ఎక్కుతున్న సమయంలో ఇద్దరు వెంటపడ్డారని ఏఈ తెలిపారు. శనివారం ఉదయం ఈ చోరీ జరిగింది. మనుబోలు వస్తుండగా భాస్కరరావు జేబు దొంగలుభారిన పడ్డారు.

కరెంటు కోత

నెల్లూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త-వైద్యం నగరంలోని 33/11 కేవీ వైఎంసీఏ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ వీఆర్సీ ఫీడర్, 11కేఈ ఓల్డ్ జడ్ పీ ఫీడర్ 11 కేవీ కాంప్లెక్స్ రోడ్డు ఫీడర్‌ల నందు మరమ్మత్తులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా వెజిటబుల్ మార్కెట్, వీఆర్సీ సెంటర్, చాకలి వీధి, ఆచారి వీధి, మహబ్ పేట, సోమశేఖరపురం, కాంప్లెక్స్ రోడ్డు, పొగతోట పరిసర ప్రాంతాల్లో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంగల వరకు విద్యుత్ సరఫరాని ఆదివారం నిలిపివేయడం జరుగుతుందని వినియో గదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకో వాలని విద్యుత్ శాఖ నెల్లూరు టౌన్ డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరింగ్ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నాడు.

పులి శ్రీనివాసులు మృతిపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలి

ఉలవపాడు, అక్టోబర్ 19, ప్రభాతవార్త : ఉమ్మడి ప్రకాశం జిల్లాచీరాల నియోజకవర్గం పాపాయపాలెం గ్రామానికి చెందిన యాదవ యువకుడు పులి శ్రీనివాసులు మూడు రోజుల క్రితం అనుమానస్పదంగా మృతి చెందడం జరిగింది. మరణంపై పోలీసు వారు పూర్తిస్థాయి విచారణ జరిపి నిజనిజాలు వెలుగులోకి తీసుకురావాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు చిరుమామిళ్ల గోపికృష్ణ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీనివాసులు మరణం సహజ మరణం కాదని కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. మరణంపై పోలీసు వారు స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని శ్రీనివాసులు ఆవేదన వ్యక్తపరిచారు. వెంటనే మరణించిన పులి శ్రీనివాసులు కుటుంబ సభ్యులకు న్యాయం చేకూరే విధంగా పోలీసు శాఖ వ్యవహరించాలని కోరారు. శ్రీనివాసులు కుటుంబ సభ్యులు ఇది మరణం కాదు హత్య అని అనుమానిస్తున్నా. పోలీసు వారు పట్టించుకోవట్లేదని ఆవేదన చెందుతున్నారు. పోలీసు ఉన్నతాధికారులు స్పందించకపోవడం దారుణమని శ్రీనివాసులు తెలిపారు. రెండు రోజుల్లో యాదవ జేఏసీ ఆధ్వర్యంలో నిజనిర్ధారణ కమిటీ పాపాయిపాలెం గ్రామానికి వస్తుందని శ్రీనివాసులు తెలిపారు.

మునగాకు ఆరోగ్యానికి మంచిది

విడవలూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త : మండలం ముదివర్తి ఉప్పరతోపు అంగన్‌వాడి కేంద్రంలో బాలింతలకు, గర్భవతులకు, కిషోరా బాలికలకు అవగాహన కార్యక్రమం అంగన్వాడి కార్యకర్తకే తిరుపతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మునగాకు వలన 300 వ్యాధులు నివారణ జరుగుతుంది. అలాగే ఆకుని ఎండబెట్టి పొడిచేసి ప్రతి రోజు ఒక స్పూన్ వంటకాలలో వేసుకుంటే అద్భుతమైన పోషక విలువలు, ఔషద లక్షణాలు కలుగుతాయన్నారు. మునగాకులో విటమిన్స్ అధికంగా ఉంటుంది తద్వారా కళ్ళుకి మంచిదన్నారు. పాలు నుండి లభించే కాల్షియం మునగాకు నుండి వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రమణి, ఆశా తదితరులు పాల్గొన్నారు.

దువ్వూరు వద్ద జాతీయ రహదారిపై బారికేడ్లు ఏర్పాటు
శభాష్ ఎస్ఐ అంటున్న ప్రజలు

నంగం అక్టోబర్ 19 ప్రభాతవార్త : నంగం జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదాలను నివారించాలని నంగం ఎస్ఐ రాజేష్ జాతీయ రహదారిలో దువ్వూరు వద్ద బ్యారికేట్‌లు ఏర్పాటు చేసి రేడియం స్టికర్స్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వాహనదారులు మితిమీరిన వేగంతో వెళ్లరాదని సూచించారు.బ్లాక్ స్పాట్‌లు ఉన్న ప్రాంతంలో వాహనదారులు పరిమితి వేగంతో వెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

కన్నుల పండుగగా పల్లె పండుగ

ఉలవపాడు, అక్టోబర్ 19, ప్రభాతవార్త : మండలంలో పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం కరేడు గ్రామానికి రూ.33.83 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, సైడు కాలువల నిర్మాణానికి భూమి పూజ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల క్లస్టర్ ఇన్‌ఛార్జీ పోలిబోయిన శ్రీనివాసులు పార్టీ అధ్యక్షులు సంఘ ప్రసాద్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి హాజరయ్యారు. మండల ఎంపీడీఓ ఎన్.విజయ పర్యవేక్షణలో పల్లె పండుగ వారోత్సవాలు ఆనందోత్సవాల మధ్య జరిగాయి. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ శర్మ, సర్పంచ్ చేవూరి వెంకటేశ్వర్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటరమణ, సచివాలయ సెక్రటరీ భాస్కర్, రాగలగడ్డ శ్రీను, మన్నేపల్లి శ్రీను, కేశవరపు చిన్న, కరేటి గోపాల్, రామకోటయ్య, ఆర్.తేజ,, గ్రామస్తులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

మాలకొండ ఆదాయం రూ.6.4లక్షలు

వలేటివారిపాలెం అక్టోబరు 19, ప్రభాతవార్త : మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించు కున్నారు.ఆలయ ప్రధాన అర్చకులు గౌరీ, నరసింహాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అ ందచేశారు. తద్వారా స్వామివారికి రూ. 6,43,024లు మేర ఆదాయం సమకూరింది. భక్తుల సంద ర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.5,850లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.18,040లు, వివాహాల నిర్వహణ వలన రూ.3,000లు,తలనీలాలు టిక్కెట్లు వలన రూ.32,950లు,వాహనపూజల వలన రూ.4,100లు, ప్రత్యేకదర్శనం రూ.1,75,800లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.580లు,రూముల అద్దెలు రూ. 32, 280లు,కవర్లు అమ్మకం వలన రూ.5,400లు, అన్నదానం నిమిత్తం రూ.1,96,114లు,లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,68,910లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు.

కొత్తవ్యక్తుల కదలికలపై పోలీసుల ఆరా

కలిగిరి, అక్టోబర్19, ప్రభాతవార్త: గ్రామాలలో ఎవరైనా కొత్తవ్యక్తులు వస్తున్నారు. లేదంటే ఆగ్రామంలో ఇతరప్రాంతాలవారు ఉన్నారా అంటూ పోలీసులువిచారణ చేస్తున్నారు. ఇటీవల కాలంలో చెడ్డీగ్యాంగ్ కదలికలపై పోలీసులకు సమాచారం వచ్చినట్లు తెలుస్తుంది. ఈక్రమంలో పైఅధికారుల సూచనలమేరకు సంభందిత పోలీసులు గ్రామాల్లోతిరుగుతూ ఎవరైనా కొత్తవ్యక్తులు వస్తున్నారా! అంటూ సమాచారాన్ని తెలుసుకుంటున్నారు. ఆ క్రమంలోనే ప్రజలతో మాట్లాడిన పోలీసులు కొత్తవ్యక్తులు వచ్చినా, ఎవరిపైనైనా అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు సమాచార మియ్యాలంలూ తెలియ పరుస్తున్నారు.అంతేగాక కలిగిరిలోని ఇతర ప్రాంతాలనుండివచ్చిన వారి వివరాలు, అడ్రసులు ఉంటున్న ప్రాంతాలు కనుక్కొని సమాచారాన్నిపైఅధికారులకు చేరవేస్తున్నారుఇదేవిషయమై ప్రభాతవార్త కలిగిరి యస్ఐ ఉమాశంకర్‌ని వివరణ కోరగా కొత్తవ్యక్తులు ఎవరైనా వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వవలసిందిగా చెప్పడం వాస్తవమన్నారు. ప్రకాశం జిల్లాల్లో చెడ్డీగ్యాంగుకు దికలు ఉన్నట్లు అనుమానం రావడంతో పైఅధికారుల ఆదేశాలమేరకు గ్రామాల్లో పోలీస్ సమాచారం చేరవేస్తుందన్నారు.

అభివృద్ధి శంకుస్థాపనకు ఎమ్మెల్యే రాక

కొడవలూరు (విడవలూరు), అక్టోబర్ 19, ప్రభాతవార్త : మండలం మిక్కిలింపేట పంచాయితీలో పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలు కార్యక్రమానికి కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రానున్నట్లు టిడిపి సర్పంచ్ కోడూరు బుజ్జిరెడ్డి, సుధాకర్ రెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల బిజేపి, జనసేన నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మాలకొండలో ఎమ్మెల్యే ఉగ్ర,మాజీ ఎమ్మెల్యే దివి

వలేటివారిపాలెం అక్టోబరు 19, ప్రభాతవార్త ; మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం కనిగిరి ఎమ్మెల్యే డా॥ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి,కందుకూరు మాజీ ఎమ్మెల్యే డా॥ దివి శివరామ్‌లు దర్శించుకున్నారు.ఆలయ ప్రధాన అర్చకులు గౌరీనరసింహాచార్యులు వారిచే ప్రత్యేక పూజలు చేయించారు.తీర్థప్రసాదాలు అ ందచేశారు.

గంగిరెడ్డిపాళెం వాగును పరిశీలించిన యంఎల్ఏ కాకర్ల

కలిగిరి, అక్టోబర్19, ప్రభాతవార్త: కలిగిరి మండలం గంగిరెడ్డిపాళెం వాగును ఉదయగిరి శాసన సబ్యులు కాకర్ల సురేష్ శనివారం పరిశీలించారు. శనివారంకురిసిన బారీ వర్షాలకు వాగు పొంగి రెండు గ్రామాల ప్రజలకు ఇబ్బందులు కలుగుతుండడం అదేవిషయం ఆగ్రామాల ప్రజలు యంఎల్ఏ దృష్టికి తీసుకురావడంతో యంఎల్ఏ ఉటాటిన గ్రామానికి వెళ్లి పొంగుతున్న వాగును స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడి ప్రజలు యంఎల్ఏతోమాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా వానలు వచిచనప్పుడల్లా బట్టువారిపాళెం, గంగిరెడ్డిపాళెం రాకపోకలు ఆగిపోతాయని దీనితో రెండు గ్రామాల ప్రజలుఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇదేవిషయం ఎన్నోసార్లు అదికారులకు, ప్రజాప్రతినిదులకూ చెప్పినా ఫలితం లేదనీ, మీరైనా మను ఆదుకోవాలన్నారు.దీనిపై స్పందించిన యంఎల్ఏ మ వెంట ఉన్న అధికారులతో రెండు గ్రామాల మద్య ఉన్న ఈసమస్యను పరిష్కరించేందుకు అవసరమైన బ్రిడ్జి ఏర్పాట్లకునమూనా తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. దీనితో తమ సమస్య తీరబోతుందంటూ రెండు గ్రామాల ప్రజలూ ఆనందాలు వ్యక్త పరిచారు.

గునుపాటి గోపాల్‌రెడ్డికి ఘన నివాళులు

కోవూరు అక్టోబర్ 19 ప్రభాతవార్త : కోవూరు మండలం లేగుంటపాడు గ్రామానికి చెందిన గ్రామ దత్తత నాయకుడు గునుపాటి గోపాల్‌రెడ్డి శనివారం మృతి చెందారు.ఈమేరకు వైసిపి సీనియర్‌నేతలు దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి ,రామిరెడ్డి మల్లికార్జునరెడ్డిలు ఆయన పార్థివదేహం నికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో వారి వెంట వైసిపినాయకులు పాల్గొన్నారు.

టపాసుల అంగళ్ళ స్థల పరిశీలన

కోవూరు అక్టోబర్ 19 ప్రభాతవార్త : కోవూరులో ఈనెల 31న దీపావళి పర్వదినం సందర్భంగా కోవూరు టపాసుల వ్యాపారస్తులు టపాసులు అమ్మేందుకు అవసరమైన స్థల పరిశీలన కార్యక్రమాన్ని శనివారం రాత్రి కోవూరు తహసిల్దారు నిర్మలానందబాబా,సిఐ సుధాకర్‌రెడ్డిలు పరిశీలించారు.ఈసందర్భంగా వారు స్థానిక వైకె ఆర్ అండ్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణం,జెబిఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణాలను టపాసుల షాపులు ఏర్పాటు చేసేందుకు పరిశీలన చేశారు.ఈకార్యక్రమంలో కోవూరు ఎస్ఐ రంగనాద్‌గౌడ్, విఆర్ఓ శ్రీనివాసులురెడ్డి,ఆర్ఐ రాకేష్,టపాసుల వ్యాపారస్తులున్నారు.

పండుల సంధర్భంగా టొయోటా గ్లాంజా ఫెస్టివల్ ఎడిషన్

నెల్లూరు,అక్టోబరు19 ప్రభాతవార్త-విద్య : దశరా,దీపావళి వంటి పండుగలను పురస్కరించుకుని వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేదుకు తమ సంస్థ నూతన గ్లాంజా ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ ప్రవేశపెట్టిందని టొయోటా కిర్లోస్కర్ మెటార్స్ సేల్స్,సర్వీస్,యూజ్డ్‌కార్స్ బిజినెస్ ఉపాధ్యక్షులు శబరి మనోహర్ పేర్కొన్నారు. శనివారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పండుల సీజన్‌లో తమ వినియోగదారులకు మరింత ఉత్సాహం కలిగించటమే తమ ధ్యేయమన్నారు. తమ నూతన గ్లాంజా నూతన ఎడిషన్‌ను ఎంపిక చేసుకున్న వారికి కాంప్లిమెంటరీ టిజిఏ ప్యాకేజీలు ఈనెల 31వరకు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ నూతన వాహనంలో అదునాతన సాంకేతికత, సొగసైన డిజైన్, అధ్యదిక ఇందన సామర్థ్యం, ప్రీమియం క్రోమ్ ఫినిషింగ్, బ్లాక్‌బాడీ సైడ్ మౌల్డింగ్, బ్యాక్‌డోర్ వార్నిష్‌క్రోమ్, ఓఆర్వీంగ్ క్రోమ్‌కిట్ వంటి ప్రత్యేకతలు ఉన్నాయన్నారు. అలాగే ప్రీమియం డోర్ కుషన్స్ ఈ వాహనం ప్రత్యేకత అని కోనియాడారు. సుమారు 20567 వరకు యాక్సిసిరీస్ అందించనున్నామన్నారు. వినియోగదారులు తమను ఆదరించాలని కోరారు. ఈ నూతన వాహనాన్ని ఆలైన్, లేదా ఆఫ్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

పరవళ్ళు తొక్కుతున్న ఉదయగిరి జలపాతం



ఉదయగిరి,అక్టోబర్ 19,ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఉదయగిరిలోని దుర్గం కొండ నుండి గత వారం రోజులకు కురుస్తున్న వర్షాలకు జలపాతాలు ఏర్పడి ఉదయగిరి వాసులకు కనువిందు చేస్తున్నాయి.నురుగులు కక్కుకుంటూ తెల్లని పాలవలె కొన్ని వందల అడుగులు ఎత్తు నుండి కిందికి జాలపారుతూ పడుతున్న గంగను చూసి ప్రజలు ఆనందోత్సవాలతో కలిసి జలకాలాడుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.వందల అడుగుల ఎత్తులో ఉండే కొండ నుండి ప్రజలు భారీగా తరలివస్తూ ఉన్నారు.అంతేకాకుండా బిజ్జంపల్లి దగ్గర ఉండే సెలయేరు ఉదయగిరి కొండ తదితర ప్రాంతాలలో ఈ జలపాతాలు ఏర్పడి ప్రజలకు కనువిందు చేస్తున్నాయి.ప్రకృతి సోయగాలతో ఎంతో అందరంగా ఉండే ఉదయగిరి దుర్గం కొండ పాలకులు చొరవ తీసుకొని సరైన సదుపాయాలు కల్పిస్తే పర్యాటక క్షేత్రంగా మారి అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.మెట్ట ప్రాంతమైన ఉదయగిరిలో ఇలాంటి సోయగాలు ఎన్నో ఉన్న పట్టించుకోని నాయకులు లేక వెనుకబడి అటు ఆదాయాన్ని అభివృద్ధిని రెండిటిని కోల్పోతూ ఉండడం బాధాకరమని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రత్యేక చొరవ తీసుకొని ఉదయగిరి దుర్గం ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని వారు కోరుతున్నారు.

వేలంపాటల నిర్వహణ అగ్రిమెంటు ప్రకారం జరుగుతుందా

-ఎమ్మెల్యేభక్తులకు అసౌకర్యం కల్గిస్తే సహించేది లేదు

వలేటివారిపాలెం అక్టోబరు 19, ప్రభాతవార్త : మాలకొండలో వేలంపాటల నిర్వహణ అగ్రిమెంటు ప్రకారం జరుగుతుందా అని స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాలకొండ ఈవో సాగరబాబును ప్రశ్నించారు.ఇందుకు సమాదానం చెప్పడంలో ఈ సమయంలో ఈవో తటవ టాయించారు.పాటదారులు తమ అధిక లాబాల కోసం ఇష్టానుసారంగా పాటలు పాడుకొని భక్తులను పీడిస్తే సహించేది లేదన్నారు. షాపుల యజమా నులు అగ్రిమెంటు నిబందనలకు విరుద్దంగా వ్యవ హరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. వాహనాలనుంచి టోల్‌గేట్ ధరలు నిబందనలకు విరుద్దంగా వసూలుచేయడం సమంజసం కాదన్నారు .విచారించి తగిన చర్యలు తీసుకో వాలన్నారు.టూ వీలర్స్‌కు ఉచిత ప్రయాణానికి అనుమతించాల్సిన ఆవశ్యకతను గుర్తుచేశారు. అదేవిధంగా మాలకొండలో టెంకాయలతో పాటు ప్రతివస్తువు అధిక ధరలకు అమ్ముతున్నారని పలువురు ఎమ్మెల్యేదృష్టికి తీసుకొచ్చారు. బహిరంగప్రదేశాలలో ధరల పట్టిక ఏర్పాటు చేయాలని సూచించారు.శనివారం ఆయన మాలకొండ విచ్చేశారు.స్వామివారిని దర్శించుకు న్నారు. ఆలయ పూజారులు గౌరీ, నరసింహా చార్యులు ఎమ్మెల్యేచే స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు.అనంతరం ఆయన గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయ అధికారులతో మాట్లాడుతూ పలు విషయాలపై వివరణ కోరారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం,తెదేపా నాయకులు కాకుమాని హర్ష,గుర్రం మాల్యాద్రి,ముచ్చు ఓంకారం, రిటైర్డ్ డీఈ మాచిరాజు మరళీ,గుడ్లూరు సీఐ మంగారావు, ఎస్సై మరిడి నాయుడు,తెనాలి జనసేననేత రావిపాటి అరుణ తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఆయన ఆలయ అభివృద్ధిపై అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిడివో విచారణ

బిట్రగుంట, అక్టోబరు 19 ప్రభాతవార్త : బోగోలు మేజర్ పంచాయతీ కార్యాలయంలో శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిడివో పి.సుబ్రమణ్యం శనివారం విచారణ నిర్వహించారు. ఇటీవల పంచాయతీలో గ్రామసభ నిర్వహిస్తున్నప్పుడు కొందరు వార్డు సభ్యులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటాన్ని పంచాయతీ కార్యాలయంలో ఎందుకు తొలగించారని పంచాయతీ కార్యదర్శి జహీర్‌ను ప్రశ్నించారు. ఆ తదుపరి జరిగిన పరిణామాలలో ప్రశ్నించిన వార్డు సభ్యులపై తన విధులకు ఆటంకం కల్గించారని పోలీస్ స్టేషన్‌లో పంచాయతీ కార్యదర్శి కేసు పెట్టారు. ఈ నేపధ్యంలో ప్రజా పరిష్కార వేదికలో వార్డు సభ్యులు తమపై అక్రమంగా పంచాయతీ కార్యదర్శి జహీర్ కేసు పెట్టారని తమ హక్కులకు భంగం కలిగించారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఉదంతంపై సమగ్ర విచారణ జరపాలని ఎంపిడివోను కలెక్టర్ ఆదేశించారు. దాంతో ఎంపిడివో గ్రామసభకు హాజరైన వార్డు సభ్యులను, పంచాయతీ కార్యదర్శి జహీర్‌ను విడివిడిగా విచారణ జరిపి వారి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. అనంతరం ఎండివో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ నిర్వహించామని ఈ నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపుతున్నట్లు తెలిపారు.

రీసర్వే అభ్యంతరాలపై గ్రామసభ

బిట్రగుంట, అక్టోబరు 19 ప్రభాతవార్త : బోగోలు మండలం సాంబశివపురం గ్రామంలో శనివారం రీ సర్వే అభ్యంతరాలపై తహశీల్దార్ మలిశెట్టి సురేష్‌కుమార్ గ్రామసభ నిర్వహించారు. గతంలో ఈ గ్రామంలో భూములను రీసర్వే జరిపినప్పుడు రైతులకు ఏమైనా అభ్యంతరాలు వున్నాయా అని రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. గ్రామసభలో రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ గీత, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ వాజీద్‌లు పాల్గొన్నారు.

మారెళ్ళపాడులో రెవెన్యూ సదస్సు

దగదర్తి, అక్టోబరు 19 ప్రభాతవార్త : దగదర్తి మండలంలోని మారెళ్ళపాడు గ్రామంలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిధులుగా డిప్యూటీ తహశీల్దార్ గిరీష్, మండల సర్వేయర్, విలేజ్ సర్వేయర్, విఆర్వోలు పాల్గొన్నారు. ఈ సదస్సులో గ్రామ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై వారి నుంచి అర్జీలు స్వీకరించారు.

గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన
వైద్యాధికారి డాక్టర్ కావ్య

పొదలకూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త : పొదలకూరు మండలంలోని కోలోకేటెడ్ పీహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కావ్య శనివారం ఎమ్మార్వో కాలనీలో హైరిస్క్ గర్భవతులను పరీక్షించి వారికి పౌష్టికాహారం గురించి, గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులకు వైద్య పరంగా ఏ అవసరం వచ్చినా ఏ సమయమైనా ఆశా కార్యకర్తకు గానీ సంబంధిత ఆరోగ్య సహాయకులకు గానీ వెంటనే ఫోన్ చేస్తే అందుబాటులో ఉండి తగు సూచనలు, సలహాలు ఇస్తారని తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో 108 వాహనానికి ఫోన్ చేసి పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందవచ్చునని తెలిపారు. ప్రజలందరూ వర్షాలు పడుతున్న కారణంగా కాచి చల్లార్చిన నీటిని, వేడి వేడి ఆహార పదార్థాలను మాత్రమే భుజించాలని, ఆహారం తినే ముందు చేతులను శుభ్రంగా కడుక్కొని ఆహారం భుజించాలని, ప్రజలందరూ దోమలు కుట్టకుండా ఉండేందుకు దోమతెరలు ఉపయోగించాలని మీ చుట్టు పక్కల నీరు నిల్వ ఉంటే మెలాథిన్ అయిల్‌ను వేసిన ఎడల దోమలు లార్వా దశలోనే చనిపోవడం జరుగుతుందని తద్వారా చికెన్ గున్యా, డెంగ్యూ లాంటి దోమకాటు వ్యాధులు రాకుండా నివారించుకోవచ్చునని ప్రజలందరికీ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు ఎం. రాధా కుమారి, సాని శివప్రసాద్, ఆశ కార్యకర్తలు సీత, లక్ష్మీ పాల్గొన్నారు.

విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం

పొదలకూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త : పొదలకూరు సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మవారి సహకారంతో పొదలకూరు, చేజర్ల, రాపూరు, కలువాయి, మనుబోలుకి చెందిన విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌లకు ఏఈఓలు, ఎంఏఓలు, పొదలకూరు ఏడిఏ ఎం. శివనాయక్ శనివారం హాజరై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి విఏఏకి శిక్షణ ఇవ్వటానికి ఏఆర్ఎస్ ప్రిన్సిపల్ డా. ప్రసన్న రాజేశ్వర్ డిఆర్‌సి, నెల్లూరు ఏడిఏ మారుతి దేవి, డిఆర్‌సి ఏఓ హర్టికల్చర్ ఆఫీసర్ మిథిల, ఎఆర్ఎస్ శాస్త్రవేత్త సురేఖాదేవి, జడ్‌బిఎన్ఎఫ్ డిపిఎం మాలకొండయ్య హాజరై విఏఏలు, ఏఈఓలు, ఎంఏఓలకి ఇన్టెసివ్ ట్రైనింగ్ ఇచ్చారు. ఏఆర్ఎ ప్రిన్సిపల్ మాట్లాడుతూ రబి, వేరుశెనగలో అధిక దిగుబడులు ఇచ్చు టిసిజిఎస్ 1694, కదిరి, లేపాక్షి రకాల విత్తనం దొరికే అడ్రసులు ఇచ్చారు. ఎఆర్ఎస్ ఎంటమాలజీ శాస్త్రవేత్త సురేఖదేవి రబి పల్సస్, మిలెట్స్ అధిక దిగుబడులు ఇచ్చు రకాలు, విత్తనాలు దొరికే అడ్రసులు ఇవ్వడం జరిగింది. ఈ పల్సస్, మిలెట్స్‌లో వచ్చు వ్యాధులు సస్య రక్షణా పద్ధతులు గురించి శిక్షణ ఇచ్చారు. హెచ్ఓ మాట్లాడుతూ నిమ్మ, హార్టిస్ స్కీమ్స్ గురించి శిక్షణ ఇచ్చారు. డిఆర్‌సి ఏడిఏ మాట్లాడుతూ ఫెస్ట్, డిసీజస్ యాప్ గురించి వివరించారు. ఏడిఏ శివనాయక్ మాట్లాడుతూ ఆయిన్ సీడ్స్, పల్సస్ ఏరియా పెంచే రైతులను ప్రోత్సహించాలని సూచించారు. జడ్‌బి ఎన్ఎఫ్ డిపిఎం ప్రకృతి వ్యవసాయం గురించి వివరించి, ప్రకృతి వ్యవసాయం చేస్తున్న వెంకురెడ్డి ద్వారా బీజామృతం, ఘన ద్రవ జీవామృతం, కోడిగుడ్డు, నిమ్మకాయ కషాయం తయారు చేసి చూపించి శిక్షణ ఇచ్చారు. ఎఆర్ఎస్ సొసైటీ హసీనా, పల్సస్ లోవచ్చు తెగుళ్లు, నివారణ పద్ధతులు గురించి శిక్షణ ఇచ్చారు.

పర్యావరణ పరిరక్షణ,సీజనల్ వ్యాధుల పై కళాజాత

వరికుంటపాడు,అక్టోబర్ 19,ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణ,సీజనల్ వ్యాధుల పై ప్రజలు అవగాహన కలిగివుండాలనే ధ్యేయంతో ఎంపిడిఓ వేణుగోపాల్‌రావు,ఈఓఆర్డి ఖాదర్‌వళి ఆధ్వర్యంలో చైతన్య జానపద కళాబృందం పి.శ్యామల దేవి నేతృత్వంలో కళాజాత నిర్వహించారు.శనివారం మండలంలోని గువ్వాడి,తూర్పు బోయమడుగుల,తూర్పు చెన్నంపల్లి గ్రామాల్లో ఈ కళాబృందం డయేరియా, మలేరియా, డెంగ్యూ సీజనల్ వ్యాధులపై మరియు పర్యావరణ పరిరక్షణ,జాతీయ ఉపాధి హామి పధకం పై నాటిక,జానపద గేయాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.

స్పందన పిటీషన్లపై ఈవోపీఆర్డీ విచారణ

కోవూరు,అక్టోబర్ 19 ప్రభాతవార్త : కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీకి సంబంధించి నేతాజీనగర్ కాలనీలో తమకు సంబంధించిన స్థలంలో రోడ్డు వేశారంటూ ఈ ప్రాంతానికి చెందిన డి. బుజ్జయ్య స్పందనలో అర్జీ ఇచ్చారు. ఈ మేరకు శనివారం ఈవోపీఆర్డీ శ్రీనివాసులు ఆ ప్రాంతానికి వెళ్లి నిశిత పరిశీలన చేపట్టారు. నివేదికను జిల్లా అధికారులకు పంపేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పడుగు పాడు పంచాయతీ కార్యదర్శి హజరత్‌బాబు, పోలీసులు ఉన్నారు.

వైభవంగా పల్లకి సేవ

కోవూరు,అక్టోబర్ 19 ప్రభాతవార్త : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో శనివారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలు సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భూసమస్యలపై కృష్ణాపాడులో గ్రామసభ

జలదంకి,అక్టోబర్19,ప్రభాతవార్త: జలదంకి మండలం కృష్ణాపాడులో శనివారం రీసర్వేలో వచ్చిన భూస మస్యలపై గ్రామసభ జరిగి ంది. తహసిల్దార్ ప్రమీల,ఆర్ఐలు శ్రీజ,శ్యామ్‌సన్ తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్న సభలో తహసి ల్దార్ మాట్లాడారు.సభ వుద్దేశ్యాన్ని వివరించారు.సాద్వినియోగం చేసు కోవాలని కోరారు.ఎవరికైన సమస్యలు దొర్లివుంటే అర్జీలు సమర్పించాలని అన్నారు.పలువురు రైతులు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాలను సమర్పించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ భర్త డాకా గోపాల్‌రెడ్డి పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఓడిపోయాం అనుకోకుండా గెలవలేకపోయాం అనుకోవాలి

కావలి రూరల్, అక్టోబరు 19 ప్రభాతవార్త : క్రీడాకారులు ఓడిపోయాం అని అనుకోకుండా ఎందుకు గెలవలేకపోయాం అనే స్పిరిట్‌తో మాత్రమే ఆడాలని అంతేకాని కక్ష సాధింపుతో ఆడరాదని విక్రమ సింహపురి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఎస్.విజయభాస్కరరావు తెలిపారు. విక్రమ సింహపురి యూనివర్శిటీ అంతర్ కళాశాలల క్రీడా పోటీలకు కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల ఆధిత్యం ఇవ్వడం జరిగింది. ఈ పోటీలకు విఎస్‌యు వైస్‌ఛాన్సలర్ ఎస్.విజయభాస్కరరావు ముఖ్యఅతిధిగా పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించారు.అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడలు ఆడటం వల్ల అందరు మంచి ఫిటెనెస్‌తో వుంటారన్నారు. ఎలాంటి పక్షపాతం లేకుండా ఈ స్పోర్ట్స్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల క్రీడలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసినందుకు జవహర్ భారతి కళాశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. జవహర్ భారతి కళాశాల ఒక మంచి సాంప్రదాయం కలిగిన కళాశాల అని ఇక్కడ క్రీడలకు అన్ని వసతులు వున్నాయన్నారు. విద్యార్థులకు మంచి ప్రోత్సాహం కూడా వుంటుందన్నారు. విఎస్‌యు రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ గెలుపోటములతో సంబంధం లేకుండా మంచి సాధన చేస్తుండాలన్నారు. మంచి క్రీడాకారులుగా ఎదిగి మన కళాశాలకు, మన యూనివర్శిటీకి మంచిపేరు తీసుకురావాలని కోరారు. క్రీడాకారులకు ఎంత నైపుణ్యం వున్నా కూడా ప్రాక్టీస్ వుంటేనే విజయం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ భారతి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్‌రెడ్డి,ప్రిన్సిపాల్ పి.సుబ్రమణ్యంనాయుడు, స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డాక్టర్ సి.హెచ్.వెంకట్ రాయల్, మెన్ అబ్జర్వర్ యం.రవీంద్రబాబు, ఉమెన్ అబ్జర్వర్ డాక్టర్ విజయకళ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కావలిలో మానవ అక్రమ రవాణా వ్యతిరేక నిశబ్ద ర్యాలీ

కావలి, అక్టోబరు 19 ప్రభాతవార్త : కావలిలో మానవ అక్రమ రవాణా వ్యతిరేక నిశబ్ద ర్యాలీ, నిశబ్ద నడక కార్యక్రమాల్ని శనివారం నిర్వహించారు. అంతర్జాతీయ ఎన్జీవో ఆస్ట్రేలియా ఏ21, ది మువ్‌మెంట్ ఇండియా ముంబాయి వారి సహాయ సహకారాలతో మదనపల్లి గ్రామ జ్యోతి సొసైటీ సౌజన్యంతో కావలి ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్‌బీ, రహీం ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మహ్మద్ అబ్దుల్ అలీం, గుడ్‌మెన్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సోమిశెట్టి బ్రహ్మయ్య, వి సేవ ఫౌండేషన్ చైర్మన్ వినయ్‌కుమార్, తదితర స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ర్యాలీతో కూడిన నిశబ్ద నడక సాగింది. ఈ కార్యక్రమంలో కావలి డిఎస్పీ పి.శ్రీధర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ ర్యాలీలో పాతవూరు మున్సిపల్ హైస్కూలు విద్యార్థులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు. మానవ అక్రమ రవాణా లేని సమాజాన్ని ఏర్పాటు చేసుకుందామన్నారు.

వెంకటాద్రి పాళెంలో సిసిరోడ్డుకు శంఖుస్థాపన

వింజమూరు,అక్టోబర్19ప్రభాతవార్త: వింజమూరు మండలం శంఖవరం పంచాయతీలోని వెంకటాద్రిపాళెంలో శనివారం సిసిరోడ్డు నిర్మాణానికి టిడిపి నాయకులు భోగిరెడ్డి వెంకటరమణారెడ్డి, ఎల్.జయన్న , యానాదయ్యలు శంఖుస్థాపన గావించారు. 7లక్షల రూపాయల జాతీయ గ్రామీణ ఉపాదిహామీ పథకం నిధులతో ఈ రోడ్డును నిర్మించనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా జయన్న మాట్లాడుతున్న ఎన్నికల సమయంలో ఎమె ఎ్యల్యే కాకర్ల సురేష్ ప్రతి గ్రామంలో పర్యటించి వెనుకబడిన గ్రామాలను అభివ ృద్ధి చేస్తానని ఇచ్చిన హామీని ఎమ్మెల్యే అయిన వెంటనే మండలంలో వెనుకబడిన గ్రామాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను రోడ్లు ఏర్పాటుకు కేటాయించారన్నారు. ఈరోడ్ల వలన గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సర్పంచ్ భోగిరెడ్డి మల్లీశ్వరి ఆధ్వర్యంలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారన్నారు. ప్రస్తుతం ఏర్పాటు కానున్న సిసిరోడ్లు , గోకులాల షెడ్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఎమ్మెల్యే సహకారంతో తమగ్రామాలను మరింతగా అభివృద్ధి చేసుకుంటామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆనంద్, ఏడుకొండలు, సచివాలయ కార్యదర్శి సురేష్, ఇంజనీరింగ్ సహాయకులు భరత్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాపర్టీ నేరాల నియంత్రణకు కృషి చేయాలి

– ఇందుకూరుపేట పోలీసు స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ కృష్ణకాంత్

ఇందుకూరుపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త : ఇందుకూరుపేట పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ శనివారం సందర్శించారు. పోలీసు స్టేషన్ భౌగోళిక స్థితిగతులు, పరిసరాలను, పోలీసు స్టేషన్ మ్యాప్, చార్ట్‌లను, రిసెప్షన్ గదిని పరిశీలించి పచ్చదనం పెంచాలని సూచించారు. స్టేషన్ పరిధిలో ఉన్న నేర, శాంతి భద్రతల పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రాపర్టీ నేరాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. దొంగతనం కేసులలో కోల్పోయిన సొత్తు రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పోలీసు స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్‌లు, సస్పెక్ట్‌లు, పాత నేరస్తులపై నిఘా పెంచాలని ఆదేశించారు. దర్యాప్తులో ఉన్న కేసులలో సత్వరమే దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని, సదరు కేసులలో తగిన సూచనలు, సలహాలు అందజేశారు. ద్విచక్ర వాహనాలను నడిపే పోలీసు సిబ్బంది, అధికారులు తప్పక హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ కలిగి ఉండాలని, బైకును కండిషన్‌లో ఉంచుకోవాలని సూచించారు. మండల పరిధిలోని గ్రామాలను సందర్శించి ప్రజలతో మమేకమై గ్రామంలోని సమస్యలు, ఆస్తి నేరాలు, నివారణ చర్యలు చేపట్టాలన్నారు. సైబర్ మోసాల గురించి ఇసుక అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాల గురించి మహిళలు, బాల బాలికలపై జరిగే నేరాలు, ఇతర చట్టాలు, శిక్షలు గురించి అవగాహన కల్పించారు. పోలీసు స్టేషన్ సిబ్బంది యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని వారి యొక్క గ్రీవెన్స్‌ను అడిగి, అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎస్పీతో పాటు ఎస్‌బీ డీఎస్పీ శ్రీనివాసరావు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్టియోపారోసిస్‌ని అవగాహనతో దూరం చేయవచ్చు

నెల్లూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త-వైద్యం : ఆస్టియోపొరోసిస్‌పై అవగాహన పెంచుకుంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో(ఎముకలు గుల్లబారడం)ని దూరం చేయవచ్చని మెడికవర్ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ బీఎల్ఎస్ కుమార్‌బాబు, సీనియర్ ఆర్థోపెడిక్, జాయింట్ రిప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ శశిధర్ రెడ్డి తెలిపారు. ప్రపంచ ఆస్టియోపొరోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నెల్లూరులోని మెడికవర్ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. మనిషి తీసుకుంటున్న సమతుల్య లోపం గల ఆహారం, తగిన శారీరక శ్రమ లేకపోవడం, సరిపడా ఎండ (సూర్యరశ్మి) తగలకపోవడం తదితర పలు కారణాల వల్ల చిన్న వయసులోనే ఎముకల్లో చేవతగ్గిపోయి ఎముకలు బోలుగా మారి ఆస్టియో పొరోసిస్ వ్యాధికి గురవుతున్నారన్నారు. ఈ వ్యాధి వల్ల త్వరగా ఎముకలు విరిగి వికలాంగత్వం వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతి ఐదు మంది పురుషుల్లో ఒకరు, 50 ఏళ్ల నిండిన వారిలో ప్రతి ముగ్గురిలో ఒకరు ఈ వ్యాధి భారిన పడుతున్నారన్నారు. మెనోపాజ్‌కు చేరుకున్న మహిళల్లో ఈ వ్యాధి వస్తుందన్నారు. అందువల్ల ప్రజలు తగిన శారీరక వ్యాయామంతో పాటు విటమిన్‌డి ప్రొటీన్లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. మద్యపానం, దూమపానంకు దూరంగా ఉండాలన్నారు. గతంలో ఇంట్లో ఎవరికైనా ఈ వ్యాధి ఉంటే మిగతా వారు ముందస్తు పరీక్షలు చేయించుకుని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముందస్తుగా వ్యాధిని గుర్తిస్తే మంచి ఆహారం, వైద్యంతో వానిని నివారించవచ్చని తెలిపారు.

వానలు రావడంతో మెట్టరైతుఇంట ఆనందం

కలిగిరి,అక్టోబర్19, ప్రభాతవార్త:నిన్నటి తుఫాన్ తీరప్రాంతాల వారిని ఇబ్బంది పెట్టినా ఉదయగిరి లాంటి మెట్టప్రాంతంవారికి మాత్రం ఈ వానలు అమృత దారలుగా కనిపించాయి. నిన్నమొన్నటివరకు బీడుబారిన భూములు ఒక్కసారి వానకు ఉప్పొంగి పోయాయి. తుఫాన్కఆరణంగా కురిసిన వర్షాలకు చెరువులకుజలకళసంతరించుకుంది. మెట్టపైర్లు ఊపిరిపోసుకున్నాయి. రైతన్న పొలానికి వెళ్లి పైర్లు పెట్టుకుంటున్నారు. పశువులకు, పక్షులకు తాగునీటికి కొదువలేకుండా పోయింది. దీనికితోడు వనివారం కురుస్తున్న వానలకు రైతుకు వ్యవసాయంపై ఆశకలిగింది. దుక్కిలు చదును చేసుకుంటున్నాడు. చెరువుల్లోకిసైతం సరిపడినంతగానీరు చేరకపోయినప్పటికీ వ్యవసాయం పనులకు మొదలవ్వడానికి సరిపోయిన నీరు రావడంతో రేపటినుండి రైతన్న పొలంపనులకు శ్రీదపడుతున్నారు. వరిపండించేరైతులు విత్తనాలకోసం వెంపర్లాడుతుండగా, మెట్టరైతు పొగనార్లు సిద్ధం చేసుకుంటున్నారు. మిరపరైతునారుమళ్లు , జూమాయిల్‌రైతు మొక్కవేసేకార్యర్యమంలోముమ్మరంగా ముందుకుపోతున్నారు. ఏదిఏమైనా నిన్నటితుఫాన్ మెట్టరైతుకు మేలు చేసిందనే చెప్పాలి.

కేంద్రాలను ఆకట్టుకునేలా ఏర్పాటు చేయాలి

కోవూరు,అక్టోబర్ 19 ప్రభాతవార్త : పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్దులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను చిన్నారులు ఆకట్టుకునే విధంగా తయారు చేయాలని కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో జ్యోతి అన్నారు. కోవూరులోని లక్ష్మీనగర్‌లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఆట పాటలతో కూడిన విద్యను అందించేలా అంగన్‌వాడీ కార్యకర్తలు తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి నెల 10వ తేది లోగా ప్రతి చిన్నారి యొక్క బరువు ఎత్తు తూచి ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా దృష్టి పెట్టాలన్నారు. అదేవిదంగా అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారం విషయంలో మరింత అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి గర్భవతులకు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

కావలి డివిజన్‌లోని మండలాలలో వర్షపాతం

కావలి, అక్టోబరు 19 ప్రభాతవార్త : కావలి రెవెన్యూ సబ్ డివిజన్ పరిధిలో శనివారం నమోదైన వర్షపాతం వివరాలు ఇలావున్నాయి. జలదంకి మండలంలో 20.2 యంయం, కావలిలో 37.2 యంయం, బోగోలులో 30 యంయం, కలిగిరిలో 10.2 యంయం, వింజమూరులో 73.2 యంయం, దుత్తలూరులో 40.2 యంయం, దగదర్తిలో 17.6 యంయం, అల్లూరులో 33.4 యంయం, విడవలూరులో 20.4 యంయం, కొడవలూరు 24.4 యంయం వర్షం కురిసింది.

పంచాయితీ కార్యదర్శికి సన్మానం

విడవలూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త : మండలం వరిణి గ్రామ పంచాయితీ కార్యదర్శి సుకన్య సాధారణ బదిలీపై వెళ్లగా ఆమెకు గ్రామ నాయకులు శాలువాలు కప్పి సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శి ఇప్పటి వరకు అలుపెరగని సేవలను అందించడం ఎంతో సంతోషకరమైన విషయమని తెలిపారు. అంతేకాకుండా గ్రామ ప్రజలలో ఒకరిగా సమస్య తనదన్నంటుగా ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందించారని కొనియాడారు. నూతనంగా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన విజయ లక్ష్మిని ఘన సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ రావిళ్ళ మల్లికార్జున్, ఎంపిటిసి భక్తవసలం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మోపాడు గ్రామంలో పల్లె పండుగకార్యక్రమం

కందుకూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం శనివారం మండలంలోని మోపాడు గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో గోకులాలు, పండ్ల తోటలు, పంట కాలువలు, బీటీ రోడ్లు, సీసీ రోడ్లకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోపాడు గ్రామ సచివాలయ సిబ్బంది సుధాకర్, మనోజ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. మోపాడు తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు తోకల వెంకటేశ్వర్లు, రావుల రవి, ఇంటూరి రమేష్, సతీష్, పంశీ, మోహన్‌రావు, కోటేశ్వరరావు, రాంబాబు, సురేష్, ఆదిశేషయ్య, కంచర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని పల్లె పండుగ కార్యక్రమం విజయవంతం చేశారు.